క్లుప్తంగా

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక


రవీందర్, అధ్యక్షుడు

ఐనవోలు : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) మండల శాఖ నూతన కమిటీని శుక్రవారం కక్కిరాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి సీఎస్ఆర్ మల్లిక్ పర్యవేక్షణలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రవీందర్ (యూపీఎస్, గర్మిళ్లపల్లి), ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మచారి (ఎంపీఎస్, రాంనగర్), కోశాధికారిగా నర్సింహులాచార్యులు (ఎంపీఎస్, వనమాల కనపర్తి), ఉపాధ్యక్షులుగా పరమేశ్వర్ (ఎంపీఎస్, పున్నేలు), పద్మలత(ఎంపీఎస్, కక్కిరాలపల్లి), కార్యదర్శులుగా విజయ్‌భాస్కర్‌రెడ్డి (యూపీఎస్, పెరుమాండ్ల గూడెం), ఎస్ వెంకటనారాయణ (జెడ్పీహెచ్ఎస్, ఒంటిమామిడిపల్లి), సురేఖ(ఎంపీఎస్, కక్కిరాలపల్లి), జ్యోతి (ఎంపీఎస్, నందనం), ఆడిటర్‌గా రామును ఎన్నుకున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



కమలాపూర్ : మండల కేంద్రానికి చెందిన గాజుల రాజేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 1998–99 బ్యాచ్‌కు చెందిన పదోతరగతి విద్యార్థులు చేయూతనిచ్చారు. శుక్రవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. కమలాపూర్‌లో టీకొట్టు నడుపుకుంటూ జీవనం సాగించే నిరుపేద కుటుంబానికి చెందిన రాజేందర్ మృతిచెందడం కలచివేసిందని అన్నారు. చందర్, వెంకటేశ్వర్లు, రాజేందర్, రమేష్, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక



వేలేరు : రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులు స్రవంతి, అర్చనలు ఎంపికైనట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కె.స్రవంతి శుక్రవారం తెలిపారు. ఇటీవలే నిర్వహించిన జిల్లాస్థాయి బాలికల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 3,4 తేదీల్లో మెదక్ జిల్లా తూప్రాన్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఇరువురు పాల్గొననున్నట్లు తెలిపారు. ఎంపికై న విద్యార్థులను పీఈటీ కిరణ్మయి అభినందించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



వేలేరు : మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి ఆలయానికి శుక్రవారం కుడా మాజీ అడ్వైజరి డైరక్టర్ బిల్లా మానస–యాదగిరి దంపతులు రూ.100,116 నగదును విరాళంగా కమిటీ బాధ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్‌లో అమ్మవారి దేవాలయానికి తనవంతు సాయం అందిస్తానని అన్నారు. బీఆర్ఎస్‌పార్టీ నాయకులు వరికోల్ చంద్రమౌళి, శ్రీనివాస్, మహిపాల్, శ్రావణ్, ముదిరాజ్ పాల్గొన్నారు.

ఆలయ భూములను రక్షించాలి

మడికొండ: హైదరాబాద్‌లో ప్రజా భవన్‌లో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్‌లో మడికొండలోని వేణుగోపాల స్వామి ఆలయం భూముల అన్యాక్రాంతంపై మడికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దువ్వ విజయ్, నాయకులు వినీత్, వినోద్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది రాజకీయ పలుకుబడితో భూములను వారి పేర్లపై రిజిస్ట్రేషన్ చేసుకొని పాసు పుస్తకాలు పొందారని పేర్కొన్నారు. కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన ఆలయానికి ధూప, దీప నైవేద్యం కోసం నాటి పాలకులు మడికొండ గ్రామ శివారులోని సర్వే నంబర్లు 51, 52, 58, 59, 80లలో వరుసగా 1.36 గుంటలు, 2.01 గుంటలు, 0.24 గుంటల భూమి, 2.22 గుంటలు, 2.01 గుంటల భూమిని నాటి ఆలయ అర్చకులకు 2009వ సంవత్సరంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ రిజిస్ట్రేషన్ చేసిందని గుర్తుచేశారు.

భక్త ప్రహ్లాదుడికి పూజలు

కాజీపేట: కాజీపేట పట్టణంలోని స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలోని భక్త ప్రహ్లాద నర్సింహస్వామికి భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు తరలివచ్చి పూజలు చేశారు.

కొలువుదీరిన ప్రత్యేకాధికారులు

- బాధ్యతలు చేపట్టిన స్పెషలాఫీసర్లు
- స్వాగతం పలికిన సిబ్బంది, ప్రజలు


దామెర : ప్రత్యేకాధికారిని శాలువాతో సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ గోగుల సత్యనారాయణరెడ్డి

దామెర : సర్పంచ్‌ల పదవీకాలం బుధవారంతో ముగిసిన విషయం తెలిసిందే. కాగా ప్రభుత్వం నూతనంగా ప్రత్యేక అధికారులను గురువారం నియమించింది. దీంతో శుక్రవారం ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రంతో పాటు ల్యాదెళ్ల, సింగరాజుపల్లికి ఎంపీఓ కే.వీ. రంగాచారి, ఊరుగొండ, దుర్గంపేట, సీతారాంపూర్‌కు ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, పసరగొండ, పులుకుర్తి గ్రామాలకు తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి, కోగిల్వాయి, వెంకటాపూర్ గ్రామాలకు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఒగ్లాపూర్, దమ్మన్నపేటకు డీటీ ఖురేషీ, తక్కళ్లపహాడ్, ముస్త్యాలపల్లికి మండల పశు వైద్యాధికారి డాక్టర్ దీపికను ప్రత్యేక అధికారులుగా నియమించగా వారు బాధ్యతలు స్వీకరించారు.

కమలాపూర్‌లో...

కమలాపూర్ : సర్పంచ్‌ల పదవీకాలం గురువారంతో ముగియడంతో గ్రామాల్లో శుక్రవారం నుంచి ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమైంది. ఈమేరకు మండలంలోని అంబాల, గూనిపర్తి, శ్రీరాములపల్లి గ్రామ పంచాయతీల్లో ఏఓ జె.లక్ష్మారెడ్డి, భీంపల్లి, పంగిడిపల్లి జీపీల్లో నాయబ్ తహసీల్దార్ పి.శోభారాణి, దేశరాజుపల్లి జీపీలో ఉద్యానశాఖ అధికారి టి.మధులిక, గోపాల్‌పూర్, ఉప్పల్ జీపీల్లో పశు వైద్యాధికారి ఎ.వేణు, గూడూరు, నేరెళ్ల, లక్ష్మీపూర్ జీపీల్లో తహసీల్దార్ పి.మాధవి, గుండేడు,


వేలేరు : బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ రణధీర్‌రెడ్డి

కన్నూరు, కొత్తపల్లి జీపీల్లో ఎంఈఓ ఇ.రాంకిషన్ రాజు, కమలాపూర్, కానిపర్తి, శంభునిపల్లి జీపీల్లో ఎంపీడీఓ గుండె బాబు, శనిగరం, మాదన్నపేటలో పీఆర్ ఏఈ కె.మధు, మర్రిపల్లి, ఉప్పలపల్లి, వంగపల్లి జీపీల్లో ఎంపీఓ జి.విమల, మర్రిపల్లిగూడెం జీపీలో పశు వైద్యాధికారి ఎ.బాలకృష్ణ, వెంకటేశ్వర్లపల్లి జీపీలో పశు వైద్యాధికారి వి.విక్రమ్ ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు చేపట్టారు.


కమలాపూర్ : బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీడీఓ బాబు

వేలేరులో..

వేలేరు : సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. మండలంలోని 14 గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీ సిబ్బంది స్వాగతం పలికారు.

‘పది’ విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్టు


బహుమతులు ప్రదానం చేస్తున్న జగదీశ్వర్

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, ముల్కనూర్‌లోని మోడల్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకుడు శుక్రవారం సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మ్యాస్, సైన్స్ ట్యాలెంట్ టెస్టు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించినట్లు తెలిపారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి 10జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. 10జీపీఏ సాధించిన విద్యార్థులకు మెరిటోరియస్ అవార్డులు అందించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సైన్స్ టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ట్రస్టు నిర్వాహకుడు, పాఠశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైన్స్‌పై విద్యార్థులకు అవగాహన


గాజు పెంకులపై నడుస్తున్న ప్రిన్సిపాల్

కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివర్సిటీ మహిళా పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజ్ఞానదర్శిని ఆధ్వర్యంలో మూఢనమ్మకాలు, సైన్స్‌పై విద్యార్థినులు, అధ్యాపకులకు అవగాహన కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సౌజన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞానదర్శిని వ్యవస్థాపకుడు, హేతువాది రమేష్ పాల్గొని సైన్స్ ఆవశ్యకతను వివరించారని తెలిపారు. చేతబడి, దిష్టితగలడం, దెయ్యాన్ని ప్రాలదోలడం, మట్టిలో మంటను సృష్టించడం, నోటినుంచి శివలింగం తీయటం, గాజుపెంకులపై నడవటం వంటి అంశాల గురించి రమేష్ వివరించారని తెలిపారు. కార్యక్రమంలో జాతీయ సేవాపథకం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కవిత, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

లక్ష్య సాధన దిశగా కృషిచేయాలి


కార్యక్రమంలో దామోదర్, ప్రిన్సిపాల్ ఖుర్షీద్

మడికొండ: విద్యార్థులు లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కంజాపురం దామోదర్ సూచించారు. సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల మడికొండ (వర్ధన్నపేట) పాఠశాలలోని విద్యార్థులకు మోటివేషనల్ క్లాసులో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్లలోపు పిల్లల మానసిక వికాసం 85శాతం కుటుంబ వ్యవస్థపైన ఆధారపడి ఉంటుందని చెప్పారు. ప్రతీవిద్యార్థి ఇష్టంతో కష్టపడి చదివితేనే ఉన్నతస్థానానికి చేరుకోవచ్చని వివరించారు. చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ 18ఏళ్లలోపు బాలబాలికలకు బాలల న్యాయ చట్టం (రక్షణ సంరక్షణ) ప్రకారం సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉన్న బాలల తక్షణ పునరావాస చర్యల కోసం 1098 నంబర్‌కు కాల్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎండీ.ఖుర్షీద్, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ ఎస్.భాస్కర్, ఔట్ రీచ్ వర్కర్ విజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ వీరాచారి, ఉపాధ్యాయులు యాదగిరి, భాస్కర్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ రుసుం నిలిపివేయడం హర్షణీయం

కాశిబుగ్గ: మేడారం జాతర ముగిసే వరకు పర్యావరణ రుసుం నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ అన్నారు. ఈ మేరకు కనకదుర్గామాత దేవాలయం వద్ద నాయకులు శుక్రవారం సంబురాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేరియా సురేష్, జంగం ప్రభాకర్, గుల్లపలి రామకృష్ణ, సర్దార్ జస్వీర్‌సింగ్, అన్వేష్, మణిదీప్, గూడ శారద, నళిని, ఉమ, భవాని, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

జీవవైవిధ్యానికి చిత్తడి నేలలు దోహదం


మాట్లాడుతున్న చంద్రశేఖర్

హన్మకొండ అర్బన్: చిత్తడి నేలలు జీవవైవిధ్యాన్ని పెంపొందిస్తాయని, అవి అనేక నీటి జాతి పక్షులు, చేపలకు ఆలవాలమని పాకాల అటవీ సంరక్షణ అధికారి చంద్రశేఖర్ అన్నారు. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగం, ఈకో క్లబ్ సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చిత్తడి నేలలు నీటిని శుద్ధి చేయడంలో మూత్రపిండాల మాదిరిగా పనిచేస్తాయని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి, వృక్షశాస్త్ర విభాగాధిపతి పార్వతి, ఈకో క్లబ్ కన్వీనర్ సరిత, క్లబ్ సభ్యులు మాధవి, పల్లవి, పరీక్షల నియంత్రణాధికారి రామకృష్ణారెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండ, వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో ఈనెల 3న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి, వరంగల్ టౌన్ డీఈ ఎస్.మల్లికార్జున్ తెలిపారు. హనుమకొండలోని ప్రేమ్‌నగర్, పోచమ్మకుంట, రెడ్డికాలనీ, బుద్ధనగర్, కొత్తూరు పాలజెండా, కుమార్‌పల్లి, కొత్తూరు ద్వారకా కాలనీ, జవహర్‌నగర్, సురేంద్రపురి, విష్ణుపురి, ఉషోదయ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. వరంగల్‌లోని మట్వాడ, జ్యోతికాలనీ, భోగేశ్వరాలయం, పాపయ్యపేట చమన్, ఎల్లంబజార్ ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వారు వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. అలాగే, ఈనెల 3న మునిపల్లిలో, 4న చింతగట్టు, 5న కోమటిపల్లి, భద్రకాళినగర్ గృహావసరాలకు కరెంట్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. అలాగే, 6, 7వ తేదీల్లో మునిపల్లిలోని వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.

దామెరలో..

దామెర : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఎక్స్‌ప్రెస్ ఫీడర్‌లైన్‌లో గల విద్యుత్ లైన్లను సరిచేయడం, చెట్ల కొమ్మలను తొలగించడం, మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ గుర్రం రమేష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

వన మహోత్సవాన్ని నిరంతరం కొనసాగించాలి


మొక్కలు నాటుతున్న డీఆర్వో, డీఈఓ

హసన్‌పర్తి: వన మహోత్సవ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించాలని జిల్లా రెవెన్యూ అధికారి గణేష్, డీఈఓ అబ్దుల్‌హై సూచించారు. హసన్‌పర్తిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం హరితహర కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ వేదిక (యూనిటెడ్ ఫోరం ఫర్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్), రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల ఆవరణాన్ని ఆకుపచ్చగా మార్చాలని సూచించారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించే బాధ్యత విద్యార్థినులు చేపట్టాలని చెప్పారు. జీఈసీఓ సునీత, స్పెషల్ ఆఫీసర్ స్వప్న, యూఎఫ్ఈపీ బాధ్యులు పురుషోత్తం, రాంబాబు, సంపత్ పాల్గొన్నారు.

కేంద్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలి


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

కాశిబుగ్గ : కేంద్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలని, అందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ మాదిగ చర్మకారుల లెదర్ పరిశ్రమల భూముల (లిడ్‌క్యాప్) దళిత అసైన్డ్ భూముల పరిరక్షణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు కూసపాటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కాశిబుగ్గ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల చర్మకారుల జనరల్ బాడీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. 1994లో మొదటి సారిగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చర్మకారుల అభివృద్ధికి హైదరాబాద్ గచ్చిబౌలిలో 44ఎకరాల్లో లెదర్ పరిశ్రమను కేటాయించగా, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చర్మకారులకు మినీ లెదర్ పరిశ్రమల ఏర్పాటునకు పిలుపునివ్వడం అభినందనీయం అని కొనియాడారు. అన్ని రంగాలను అభివృద్ధి పరిచే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ఇమానుయేల్, ఇటికాల లత, గాదె కుమారస్వామి, మోతె స్వామి, బుక్క రమణ, నాగరాజు, శ్యామ్, ధనలక్ష్మి, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సు యజమానుల సమస్యలు పరిష్కరించాలి

ఖిలా వరంగల్: ప్రైవేట్ స్కూల్ బస్సుల యాజమాన్యం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని వడుప్సా జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆడెపు శ్యామ్ కోరారు. ఈమేరకు వరంగల్ జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో ఆర్టీఓ రంగారావును వడుప్సా, ప్రైవేట్ స్కూల్స్ బస్సుల ఓనర్లు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ, సీట్ల పరిమితి ప్రకారమే విద్యార్థులను క్షేమంగా ఇంటికి తరలిస్తున్నామని పేర్కొన్నారు. ప్రైవేట్ స్కూల్ బస్సుల యజమానుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడుప్సా, ట్రస్మా ప్రతినిధులు బిల్లా రవి, కోడెం శ్రీధర్, గాదె స్వరూప్‌రెడ్డి, ముక్కెర రవీందర్, దాసి సతీష్‌మూర్తి, కూరపాటి మోహన్, కూచన క్రాంతికుమార్, బండి చక్రపాణి, శ్రీనివాస్, వడిచర్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గత పాలకుల నిర్లక్ష్యంతోనే వెనుకబాటు

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి


కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పరకాల : గత పాలకుల నిర్లక్ష్యం వలనే పరకాల పట్టణం అభివృద్ధిలో వెనుకబడిందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు శుక్రవారం ఆయన పలు వీధుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణంలోని ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్ధిలో ముందుజలో నిలిపేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పట్టణాభివృద్ధికి ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి రాజకీయాలకతీతంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులైన విద్యార్థులు ప్రవేశాలు పొందాలి


కరపత్రాలు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్ శ్రీలత

దామెర : తెలంగాణ మైనారిటీ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో అర్హులైన విద్యార్థులు ప్రవేశాలు పొందాలని ఒగ్లాపూర్ మైనారిటీ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత కోరారు. ఈ మేరకు పాఠశాల నుంచి సమీపంలోని సైలానిబాబా దర్గా వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం మైనారిటీ ప్రతినిధులకు కరపత్రాలు అందించి అడ్మిషన్లకు సహకరించాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. 5వ తరలగతిలో మైనారిటీ, నాన్ మైనారిటీ విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా 6 నుంచి 8వ తరగతి వరకు కేవలం మైనారిటీ విద్యార్థులకు మాత్రమే ప్రవేశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో మైనారిటీ, నాన్ మైనారిటీ విద్యార్థులకు ఖాళీలు ఉన్నట్లు ఆమె వెల్లడించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. ఆసక్తి గల విద్యార్థులు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంటలకు మద్దతు ధర కల్పించాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్

ఆత్మకూరు : రైతులు పంటసాగుకు పెట్టిన పెట్టుబడికి 50శాతం కలిపి మద్దతుధర గ్యారంటీ చట్టం అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కామారం గ్రామంలో శుక్రవారం రైతుసంఘం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర లేకపోవడం తో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కౌలు రైతుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించాలన్నారు. రైతులను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈనెల 16న జరిగే గ్రామీణ రైతులబంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు తోట రాజేందర్, జిల్లా అధ్యక్షుడు అంశాల్‌రెడ్డి, తోట చంద్రశేఖర్, తోట కుమారస్వామి, గాదె రాజేందర్, చింతాకుల మహేందర్, రవి, శ్రీనివాస్, మూల రాంబాబుగౌడ్ పాల్గొన్నారు.

ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలి


కమలాపూర్ : సర్పంచ్, పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న అధికారులు


ఆత్మకూరు : సర్పంచ్, పాలకవర్గాన్ని సన్మానిస్తున్న గ్రామస్తులు

- ఎంపీపీ తడక రాణిశ్రీకాంత్

కమలాపూర్ : ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్‌లుగా గెలిచి సేవలందించిన వారికి ఎల్లప్పుడూ ప్రజల ఆశీర్వాదం ఉండాలని ఎంపీపీ తడక రాణిశ్రీకాంత్ అన్నారు. పదవీ విరమణ పొందిన కమలాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం స్థానిక రైతువేదికలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఐదేళ్ల పాటు ప్రజాసేవ చేసి పదవీ విరమణ పొందిన సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులను అధికారులతో కలిసి ఎంపీపీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాసేవ చేసే అవకాశం రావడం అదృష్టమని, ఆ అవకాశమిచ్చి ప్రజాప్రతినిధులుగా గెలిపించిన ప్రజలకు పదవీ ఉన్నా, లేకున్నా మరింత సేవలందించాలని సూచించారు. అనంతరం మాజీ సర్పంచ్ కట్కూరి విజయతిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. పాలకవర్గ సభ్యులు, ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధిలో తాము భాగస్వాములు అవడం సంతోషంగా ఉందని, తమకు ప్రజాసేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు, సహకరించిన పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పదవీ విరమణ పొందిన పాలకవర్గ సభ్యులను, కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులను, జీపీ సిబ్బందిని ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఎంపీటీసీలు రాధికరమేష్, వెంకటేశ్వర్లు, కేడీసీసీబీ డైరెక్టర్ కృష్ణప్రసాద్, ఎంపీడీఓ గుండె బాబు, తహసీల్దార్ మాధవి, సీఐ సంజీవ్, ఎంపీఓ విమల, ఏఓ లక్ష్మారెడ్డి, ఏఈఓ సరిత, ఈఓలు రమణారెడ్డి, రాజారాం, మాజీ జెడ్పీటీసీ నవీన్‌కుమార్, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు : మండలంలోని కటాక్షపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని శుక్రవారం గ్రామస్తులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. సర్పంచ్‌గా సేవలు అందించిన మచ్చిక యాదగిరిగౌడ్, ఉపసర్పంచ్ ఒన్నాల సాంబయ్య, వార్డు సభ్యులు బూక అరుణ, ఐరబోయిన లక్ష్మి, దామరకొండ కవిత, ఒన్నాల భిక్షపతి, బత్తిని భాగ్యం, కుడుతల రమేష్, సూర్యకుమారిని సన్మానించారు. ఎంపీపీ మార్క సుమలత, కార్యదర్శి సృజన పాల్గొన్నారు.

ఐదేళ్ల పాలనలో గ్రామాభివృద్ధికి కృషి

శాయంపేట : ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపించిన ఐదేళ్ల పదవీకాలంలో గ్రామస్తుల సహకారంతో రూ. 6కోట్ల అభివృద్ధి పనులు చేశామని మాజీ సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రూ. 3.30 కోట్లతో గ్రామంలో సీసీ రోడ్డు, ఉపాధి హామీ పథకంలో 1.5 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం, డంపింగ్‌యార్డ్, స్మశాన వాటిక, రైతు వేదిక, సైడ్ కాల్వల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. మచ్చర్లయ్య గుట్టకు మత్స్యగిరిస్వామి ఉత్సవాలకు ఏనుగు వాహనం వేళ్లేందుకు రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. గ్రామంలో పురాతన కాలంలో తవ్వి నిరుపయోగంగా మారిన 15 బావులను గుర్తించి, ప్రమాదాలు జరుగకుండా మట్టితో పూడ్చివేసినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి దృష్టికి తీసికెళ్లి శాయంపేట నుంచి ఆత్మకూరుకు రూ.97లక్షలతో సీసీ రోడ్డు, రూ. 80లక్షలతో మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, రోడ్డు డివైడర్ పనులు చేయించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులకు బిల్లులు రాకపోవడంతో కొన్ని పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని అన్నారు. గ్రామాభివృద్ధికి సహకరించిన పాలకవర్గానికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 9553955722
9010299096
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్. రమేష్ (S.R) : 9441557565 (ఎల్కతుర్తి)
కె. సుధాకర్ (A.C.O) : 9177258410 (హన్మకొండ)